



**పనులు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 14 జూన్, 2024 | పేజీలు : 04

# యూనిటీ చిత్రానికి ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డ్




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి మలి దశ ఉద్యమ నాయకుడు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా ఇటీవల రూపొందించిన యూనిటీ ది మ్యాన్ ఆఫ్ ద సోషల్ జస్టిస్ ఎక్స్పెరిమెంటల్ చిత్రం పగేంట్ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ 2024 అవార్డ్స్‌లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా ఎంపిక అయిందని నిర్మాత చిరందాస్ ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫెస్టివల్‌లో ప్రపంచవ్యాప్తంగా 400కి పైగా చిత్రాలు పోటీలో నిలిచాయి. ఈ పోటీల్లో 38 చిత్రాలను అవార్డ్ కేటగిరీలో ఎంపిక చేసినట్టు నిర్వాహకులు వెల్లడించారు. జూలై 29 నుండి ఆగస్ట్ 1 వరకు కలకత్తాలోని స్టార్ థియోటర్ హల్ లో ఎంపికైన చిత్రాల ప్రదర్శన మరియు అవారడ్స్ పురస్కార కార్యక్రమం జరగనుందని ఆయన తెలిపారు. అంతర్జతీయ స్థాయిలో గుర్తింపు రావటం చాలా సంతోషాన్ని కలిగించిందని చిత్ర దర్శకుడు బడుగు విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఈ చిత్రానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో మైమ్ మధు, మాస్టర్ భాను నటించగా సంగీతం మార్క్ ప్రశాంత్, ఎడిటర్ చెన్నూరి రాజు, సతీష్, వాయిస్ ఆర్సిఎం రాజు, ఊహ చిత్రాలు చిలువెరు మృతుంజయ్, కురెళ్ళ శ్రీనివాస్, రచన సహకారం డి.సతీష్, పోస్టర్ డిజైన్ రమేశ్ లు అందించారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధురాలు నిరసన



**ప్రజాపక్షం/మోతె:** తన భర్తను హైద్రాబాద్‌లో చికిత్స చేయించేందుకు తీసుకెళ్తున్నాని చెప్పి తన బావ కుమారుడు శ్రీనివాస్ రెడ్డి సూర్యాపేట రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న తన 15 ఎకరాల భూమి పట్టాను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని గురువారం వృద్ధురాలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగింది. ఈ సందర్భంగా వృద్ధురాలు ఎర్ర కమలమ్మ మాట్లాడుతూ మండలంలోని రాయిపహడ్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 121లో 11.02 ఎకరాలు, 124లో 3.34 ఎకరాల భూమిని తన భర్త వెంకట్ రెడ్డి బతికి ఉన్నప్పుడు 2016లో ఆసుపత్రిలో చూపించేందుకు తీసుకెళ్తున్నాని చెప్పి తన బావ కుమారుడు శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. తమ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారని పెద్దమనుషుల సమక్షంలో అడగగా తిరిగి పట్టా మార్పిడి చేయిస్తామని చెప్పి చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త చనిపోవడంతో పింఛన్ డబ్బులతో జీవనం వెల్లదిస్తున్నాని, తన భూమి తనకు ఇప్పించి న్యాయం చేయాలని అధికారులను కోరారు. అక్రమంగా తన భూమిని పట్టా చేయించుకున్న శ్రీనివాస్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకున్నారు. స్పందించిన తహసీల్దార్ సంఘమిత్ర భూ సమస్యలను మా కార్యాలయం పరిష్కరించరని న్యాయస్థానంలో చూసుకోవాలని చెప్పడంతో ధర్నాను విరమింప చేశారు.

# ‘ధరణి’ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

కలెక్టర్ దాసరి హరిచందన

**ప్రజాపక్షం/నల్లగొండ :** పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన ఛాంబర్ నుండి జిల్లాలోని ఆర్‌డిఓలు, తహసిల్దార్లతో ధర ణి, సిఎం ప్రజావాణి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధరణిలో టిఎం33లోకి దరఖాస్తులు రాగానే తక్షణమే నోటీసు జారీ చేయాలని చెప్పారు. ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. క్షేత్రస్థాయిలో తనిఖీ తర్వాత పరిష్కరించే వాటికి క్షేత్రస్థాయికి వెళ్లి తప్పనిసరిగా తనిఖీ చేసి పరిష్కరించాలని చెప్పారు. తహశీల్దారుల లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంలో ఆర్‌డిఓలు పర్యవేక్షించాలని, తహశీల్దారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిఎం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్‌పై ఆమె సమీక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన 15 రోజుల్లో గా పరిష్కరించాలని, ఆన్‌లైన్‌లో వీటన్నిటిని పూర్తిచేయాలని, ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ దినపత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలపై రెవెన్యూ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఆర్‌డిఓలు, తహశీల్దారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.



# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి

ఎమ్మెల్యే మందుల సామేల్



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తుంగతుర్తి నియోజకవర్గంలోని పలు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ఎన్నికల కోడ్‌తో నిలిచిన పనులను పరిశీలించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేసేలా పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ఎస్‌ఈ, ఈఈ, డిఈ, ఏఈలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి: ఎన్నికల కోడ్ ముగిసినందున గృహలక్ష్మీ పథకంలో ఉచిత కరెంట్‌కు లబ్ధి పొందని వారు తిరిగి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సరైన ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని గురువారం ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో మండల ప్రజలను కోరారు.

## వృద్ధురాలిపై లైంగింక దాడి చేసిన దుండగుడిని శిక్షించాలి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో 80 సంవత్సరాల వృద్ధురాలిపై లైంగింక దాడిచేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో మద్యం బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహించడం వలన వృద్ధులు, చిన్నారులు, మహిళలపై హత్యలు, అత్యాచార గోరాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో సమగ్రమైన చట్టాలు లేకపోవడం వలన ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతున్నాయన్నారు. లైంగింక దాడికి పాల్పడిన వృద్ధురాలికి ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## ఎపిఎంగా చంద్రశేఖర్



ప్రజాపక్షం /మాడుగులపల్లి : మాడుగులపల్లి మండల ఎపిఎంగా బాషపాక చంద్రశేఖర్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం మహిళలకు అందించే అన్ని పథకాలను ముందుకు తీసుకెళ్తూ మహిళల ఆర్థికాభివృద్ధి కి పాటుపడేందుకు అందరు సమిష్టిగా పనిచేయాలన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎపిఎం కు మండలంలోని సిసి లు , నిధి అసిస్టెంట్ మేనేజర్, ఎం ఎస్,సి ఓ, ఏ సి ఓ లు సాధారణంగా స్వాగతం పలికారు.

## ప్రజానాట్యమండలి మాజీ కళాకారుడు మృతి

ప్రజాపక్షం/వేములపల్లి : మండలంలోని మొలకపట్నం గ్రామానికి చెందిన మాజీ కళాకారులు, మాజీ రిపోర్టర్ జెరిపోతుల నాగేందర్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతిపట్ల కవులు, కళాకారులు, విలేకరులు, ప్రజాసంఘాల, నాయకులు రాజకీయ నివాళులర్పించారు.

## బాలికల రగ్బీ ఆటలో జిల్లాకు బంగారు పథకం



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : ఈ నెల 11నుండి 13 వరకు సికింద్రాబాద్ జింఖాన మైదానంలో జరిగిన 5 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి రగ్బీ జూనియర్ ఛాంపియన్ షిప్ పోటీలలో నల్లగొండ జిల్లా బాలబాలికల జట్టు పాల్గొని ప్రథమ స్థానం సంపాదించి జిల్లాకు బంగారు పథకం తీసుకురావడం జరిగిందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డంపల్లి రవీందర్ రెడ్డి, దాసరి పృథ్వీరాజ్ యాదవ్ క్రీడాకారులని అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాజేష్,దేవదాస్ మరియు సీనియర్ క్రీడాకారులు మౌనిక, అరుణ, ఆకాష్ పాల్గొన్నారు.

# డిండి ఎస్ఐని సస్పెండ్ చేయాలి



ప్రజాపక్షం/డిండి : డిండి ఎస్ఐ రాజును సస్పెండ్ చేయాలని గురువారం దేవరకొండ టౌన్ డిండి ఇంచార్జీ సిఐ నర్సింహులుకు దళిత నాయకులు బిజెపి దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంకూరి నర్సింహా, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్, డివైజేఏసి రాష్ట్ర చైర్మన్ ఎర్ర కృష్ణలు డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఎర్రగుంటపల్లి మాజీ సర్పంచ్ భర్త పేట వెంకటయ్యను కావాలనే ఉద్దేశ్యంతో అసభ్య పద జాలంతో తిడుతూ దుశించిన సంఘటనకు సంబందించి ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తక్షణమే ఎస్ఐ రాజుపై శాఖపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో దళిత ప్రజా ప్రతినిధులు పట్ల, ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, దళితులను పోలీసులు తరుచూ అసభ్యపదజాలంతో కనీసం దళితులను మనుషులు అన్న బావనే లేకుండా దుశించడం మంచిది కాదని సామాన్యులకు అండగా బాధ్యతతంగా ఉండాల్సిన పోలీసులు ఇలా ప్రవర్తించడం వలన సామాన్యలకు పోలీసు వ్యవస్థ మీద నమ్మకం పోతుంద ని అన్నారు. నియోజకవర్గంలో తరుచు ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఇప్పటి వరకు ఎవరిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోలేదని కనీసం ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. తక్షణమే గతంలో ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పొట్ట మురళి, యాదగిరి, నర్సింహా, హరికృష్ణ, గోవర్ధన్, సైదులు, బిక్షపతి, ఆంజనేయులు, వంశీ, ఈశ్వర్, ఇద్దయ్య, నర్సింహా, సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాట్ల వెంచర్‌తో ముంచుకొస్తున్న అనారోగ్యం



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామంలోని ఇంద్రనగర్ కాలనీ ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమిని 15 సంవత్సరాల క్రితం రియల్టర్ లు వెంచర్ గా మార్చి ప్లాట్ లుగా అమ్మడం జరిగింది. కాగా ఆ వెంచర్ యజమాని మరియు ప్లాట్ భూమిని కొనుగోలు చేసినవారు కూడా కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో చెట్లు,జమ్మి వంటివి పెరిగి విష పూరిత సర్పాలకు, దోమలకు ఆనవాలంగా మారి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. వైద్య ఖర్చులకై ఆర్థికంగా నష్టపోతున్నారు... ఈ సమస్యలను గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాప్రతినిధులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా పరిష్కారం లభించకపోవడం పైగా వెంచర్ యజమాని మరియు భూములు కొనుగోలు చేసిన వారు ఎవ్వరో కూడా తెలియకపోవడం గమనార్హం. ఇట్టి విషయాన్నీ సంబంధిత అధికారులు పరిగణలోకి తీసుకుని ప్రజారోగ్యాన్ని కాపాడాలసిందిగా స్థానికులు కోరుకుంటున్నారు.

## చెరువుగట్టు హుండీ ఆదాయం రూ.57,13,100



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : మండలంలోని చెర్వుగట్టు లో గల శ్రీపార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానము నందు గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీలు, గట్టు పైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించగా గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ.11,38,720 కాగా గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయము రూ. 45,74,380 లు మొత్తం 78 రోజులకు గాను రూ.57,13,100 లు వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనరు కె. మహేంద్రకుమార్, దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎస్. నవీన్, దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఎచ్ డి ఎఫ్ సి నల్లగొండ బ్రాంచి సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నేరేడుచర్ల: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ అధ్యక్షతన సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాల ప్రాంతాలలో మంచినీటి నిల్వలు లేకుండా చేసినట్లయితే డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చన్నారు.ప్రజలందరూ మంచినీటి నిల్వలు లేకుండా చూసుకోవడంతో పాటు మురుగుగుంటలు లేకుండా చూసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్, పిహెచ్‌సి డాక్టర్ నాగిని, మెప్మా రేణుక, మేనేజర్ వీరారెడ్డి, వార్డు అధికారులు,శానిటరీ ఇన్స్‌పెక్టర్, కార్యాలయ అధికారులు,మెప్మా సిబ్బంది,ఆశా వర్కర్లు,అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నల్లాల సర్వే

ప్రజాపక్షం/చింతలపాలెం: మండల కేంద్రంలో మిషన్ భగీరథ నల్లాలను గురువారం జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మిషన్ భగీరథ నల్లాల ద్వారా నీరు వస్తున్నాయా లేదా అనే విషయాన్ని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ ఇండికి మిషన్ భగీరథ నీరు కాకుండా బోరునీరు వస్తున్నాయని చెప్పారు. అనంతరం పులిచింతలప్రాజెక్టు కాలనీలో సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, షెక్ మహమ్మద్ రఫీ, పంచాయతీ సిబ్బంది దస్తగిరి, చింతిరాల సురేందర్, మంగయ్య పాల్గొన్నారు.

డిపిఒకు వినతి : మండల కేంద్రంలో అంజనీ సిమెంట్ ఫ్యాక్టరి సిపిపి పవర్ ప్లాంట్ లైన్ 2లో అక్రమ కట్టడాలకు ఇంటి పన్నులు చెల్లించడం లేదని గ్రామానికి చెందిన వీరారెడ్డి సంజీవరెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అంజని సిమెంట్ యాజమాన్యం 140 కట్టడాలకు అనుమతులు తీసుకొని గ్రామ పంచాయతీకి కేవలం 52 కట్టడాలకు పన్నులు చెల్లిస్తున్నారని చెప్పారు. దీంతో స్పందించిన డిపిఒ ఏడు రోజుల్లో విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.



## గొల్లగూడెంలో బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/చండూరు: మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఆదివారం బొడ్రాయి (నాభిశిల) తృతీయ వార్షికోత్సవం పండుగను గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో బొడ్రాయికి బోనంను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సాపిడి రాములు, బొడ్డు మురళి, బిజెపి ఓబిసి మోర్చ మండల అధ్యక్షుడు మాదగోని వెంకన్నగౌడ్, బిఆర్ఎస్ నాయకులు రావుల రవి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటిక శ్రవణ్, మారగోని యాలాద్రి, మాజీ ఉప సర్పంచ్ బోయిని రాఘవరాజు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు స్వామి, సిపిఐ శాఖ కార్యదర్శి నాగలగోని సత్తయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి



ప్రజాపక్షం/గుండాల : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందజేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతులు రామచంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డును జారీ చేయలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందజేస్తామని తెలిపిన తరుణంలో త్వరితగతిన అర్హులందరికి నూతన రేషన్ కార్డులను జారీ చేయాలని ఆయన అన్నారు.

## 15న విజేత డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాపక్షం/మిర్యాలగూడ: ఈనెల 15న పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంఎస్ఎన్ లాబరోటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లింగ్ ఆఫ్ రియాక్టర్, సెంట్రీఫ్యూజ్, డ్రైయర్స్, పౌడర్ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్‌లో ఉద్యోగాలకై 26 ఏండ్లు వయస్సు కలిగి బీఎస్సీ కెమిస్ట్రీలో 2020 నుంచి 2024 వరకు పాసైన వారు అర్హులని, అదేవిధంగా టెక్నికల్ ట్రైనీ, సెల్ఫ్ డ్రైవెన్ టీమ్స్‌లో 20 ఏండ్ల వయస్సు కలిఇ 60 శాతం మార్కులతో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పాసైన వారు అర్హులని తెలిపారు. ఇట్టి జాబ్ మేళా కేవలం పురుష అభ్యర్థులకు మాత్రమేనని ఆసక్తిగల వారు ఈనెల 15న పాస్‌ఫోటో, బయోడేటా, ఆధార్‌కార్డు జీరాక్స్, విద్యార్హత సర్టిఫికెట్స్‌తో విజేత డిగ్రీ కళాశాలకు రావాలని, ఇతర వివరాలకై 7993319545 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

ప్రజాపక్షం/మిర్యాలగూడ: క్రికెట్ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎదగాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ దనావత్ తిరుపతినాయక్‌లు అన్నారు. మండలంలోని జంకుతండా గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సృంచ్ రవీందర్, సంఘం నాయకులు మక్క నాయక్, బిచ్య నాయక్, చిన పాండు, మహేందర్, భగవాన్, మంగ్యానాయక్, మోతిలాల్, క్రీడాకారులు దివాకర్, నరేందర్, మహేందర్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కార్యదర్శిగా పిడమర్తి రవి ఎన్నిక




ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్ చార్జిగా పిడమర్తి రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరికంటి అంబేద్కర్‌లను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవి, అంబేద్కర్‌లు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో పాటు మాదిగల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## పోగొట్టుకున్న నగదు అప్పగింత



ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న నగదును అప్పగించిన ఘటన హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. గురువారం సిఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ నుండి మిర్యాలగూడ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో హుజూర్‌నగర్‌కు చెందిన ఆవుల శంభయ్యలక్ష్మీ దంపతులు కోదాడలో బస్సు ఎక్కి హుజూర్‌నగర్‌లో దిగిన సందర్భంగా వారి చేతిలో ఉన్న రూ.34వేలతో కూడిన సంచిని మర్చిపోయారు. బస్సు దిగిన తరువాత నగదు సంచి నగదు సంచి మర్చిపోయిన విషయాన్ని గ్రహించి డ్యూటిలో ఉన్న ఏఎస్ఐ రమేష్ విషయం తెలపగా వెంటనే స్పందించిన ఏఎస్ఐ మిర్యాలగూడ డిపోకు ఫోన్‌చేసి నగదు సంచి మర్చిపోయిన విషయాన్ని తెలపగా బస్సు డ్రైవర్ సంచిని డిపోలో అందచేశారు. అట్టి నగదును సిఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్య, ఏఎస్ఐ రమేష్‌లు బాధితులకు అందచేశారు.

## చౌటుప్పల్ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడిగా దేప రాజు



ప్రజాపక్షం/ చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణంలోని శ్రీరామ కూరగాయల మార్కెట్ అధ్యక్షుడిగా చౌటుప్పల్ పట్టణానికి చెందిన దేప రాజును కూరగాయల వ్యాపారస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం కూరగాయల మార్కెట్ ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా షేక్ మునీర్ పాషా, ఉపాధ్యక్షులుగా పిల్లలమర్రి జగతయ్య, బొబ్బిళ్ల కాలేశ్వర్, కార్యదర్శిగా యాట రాజు, కోశాధికారిగా అబ్దుల్ రశీద్, సాంస్కృతిక కార్యదర్శిగా పాశం వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా కొడాలి దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా పిల్లలమర్రి యాదగిరి, నిమ్మల మల్లేష్, గుండ్ల శంకరయ్య,పల్చం రాములు ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వ్యాపారస్తులు పిల్లలమర్రి చంద్రమౌళి, లోపబోయిన మల్లేష్, సుంచు వెంకటేష్,పిల్లలమర్రి దామోదర్, సత్తమ్మ, అంజమ్మ, రాజు, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి




ప్రజాపక్షం/తిరుమలగిరి: వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిపి స్నేహలత, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూర్యలు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అంటు వ్యాధులను అరికట్టాలనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఎంపిఓ కె మారయ్య, డాక్టర్ వందన, సిహెచ్ఓ బిచ్చు నాయక్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నూతనకల్‌లో: ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని ఎంపిపి భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్‌పిటిసి కందాల దామోదర్ రెడ్డిలు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అంటువ్యాధుల నివారణపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్ రెడ్డి, ఎంపిటిసి పన్నాల రమామల్లారెడ్డి, ఎంపిడిఓ సునీత, వైద్యాధికారిణి కీసర అశ్రితారెడ్డి, ఎంపిఓ శశికళ, ఎంపిఎం కరుణాకర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తం

### మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ



ప్రజాపక్షం/సూర్యాపేట: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మలేరియా మాసోత్సవ అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ పరిధిలోని 48వార్డుల ప్రజలకు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. మున్సిపాలిటిలో ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని, శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు ప్రతి ఇంటిని పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, శానిటరి ఇన్ స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టిఎంసి శ్వేత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, అసిస్టెంట్ ఎస్సై సతీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు రమ్యా, హరీష్, షషాంక్, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

### ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి



ప్రజాపక్షం/చౌటుప్పల్ : గ్రామీణ ప్రాంతాల్లోని యువత స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని చౌటుప్పల్ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఎల్లగిరి క్రాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ దునియా టీ షాప్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత జీవితంలో స్థిరపడాలనే ఆలోచనతో చిన్న వ్యాపారాలను చేసుకోవాలని తెలిపారు. కష్టపడితే సాధించలేనిది ఏది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కాంగ్రెస్ నాయకులు రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, ఎర్రగుంట వెంకటేష్, కంది రవికాంత్‌రెడ్డి,భిక్షపతి, గుర్రం మోహన్‌రెడ్డి, శివ, మురళి,వనం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



ప్రజాపక్షం/చండూరు: చండూరు మున్సిపల్ పట్టణంలో గత రెండు సంవత్సరాల నుండి అర్ధాంతరంగా అగిపోయిన ప్రధాన రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బిజెపి చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ఆగిపోయిన రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరుతూ గురువారం చండూరు ఆర్టీఓ సుబ్రహ్మణ్యంకు పార్టీ నాయకులతో కలిసి సత్యంగౌడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ రోడ్డు ,డ్రైనేజీ నిర్మాణ పనులు ఆగిపోవడం వలన వర్షం వచ్చినప్పుడు నీరు మొత్తం రోడ్డుపైన నిలిచిపోవడం వల్ల రోడ్డు చెరువును తలపిస్తున్నాయని అన్నారు. రోడ్డుపై నీరు చేరడం వలన ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. డ్రైనేజీ నిర్మాణం పనులు కొంత మేరకు చేయడం వల్ల అక్కడ నీరు చేరి దోమలు, చెత్త చెదారంతో దుర్గంధం వాసనతో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. వెంటనే ఆగిపోయిన రోడ్డు విస్తరణ ,డ్రైనేజీ నిర్మాణం పనులను పూర్తి చేసి చండూరు ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆర్టీఓకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.లేని యెడల ప్రజలను ఏకం చేసి బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ్మా, రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ అంజనేయులు, బోడ అంజనేయులు, భూతరాజు శ్రీహరి, తడకమల్ల శ్రీధర్ ,సోమ శంకర్, బొబ్బల శివ, దుస్స గణేష్, దోటి శివ, ఇరిగి అంజనేయులు, గండు శ్రీకాంత్, స్వామి, కిరణ్ యాదవ్, నరేష్ , కృష్ణ, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో ప్రారంభ వేడుకలు



ప్రజాపక్షం/మిర్యాలగూడ: పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలోగల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో విద్యా సంవత్సరం ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్, డైరెక్టర్స్ జెస్సి జయరాజన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు నృత్యాలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కౌన్సిలర్ చిలకబత్తిని సౌజన్యధనుంజయ్ అన్నారు.గురువారం మున్సిపాలిటి పరిధిలోని గోవిందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందచేసే పాఠ్యపుస్తకాలు,దుస్తులను ఆమె విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్నఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతానికి పెద్దపీట వేస్తుందన్నారు.తెలిపారు.కార్యక్రమంలో హెచ్ఎం మాభాషా,గొట్టె శ్రీనివాస్,ఆర్.శ్రీను,విద్యార్థులు పాల్గొన్నారు.

## మురుగుకాల్వలు శుభ్రపర్చాలి



ప్రజాపక్షం/అనంతగిరి: రాబోవు వర్షాకాలం దృష్ట్యా గ్రామాలలో మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి పరి శుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిసరాల పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, పిహెచ్‌సి డాక్టర్,ఏఎన్ఎం,ఏపిఎం, సిసిలు పాల్గొన్నారు.

## శ్యాంసుందర్‌రెడ్డికి నివాళులర్పించిన ఆర్‌డిఆర్



ప్రజాపక్షం/ఆత్మకూర్(–ఎస్): మండలంలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరవెల్లి శ్యాంసుందర్ రెడ్డి గురువారం మృతి చెందారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆయన పార్థివదేహంపై పులమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, నాయకులు పచ్చిపాల వెంకన్న, సత్యం, వీరబోయిన సతీష్, కరుణాకర్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## అనాధాశ్రమంలో అన్నదానం



ప్రజాపక్షం/కోదాడ: మాజీ రాజ్య సభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను బెజవాడ యువసేన ఆధ్వర్యంలో పట్టణంలోని శనగాల రాధాకృష్ణ అనాధశ్రమంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకల్లో భాగంగా అనాధ పిల్లలకు, వికలాంగులకు కేక్,పండ్లు పంపిణీ చేశారు.మున్సిపల్ కౌన్సిలర్ శిరీష మాట్లాడుతూ అనాధశ్రమంలో లింగయ్యయాదవ్ జన్మదిన వేడుకలను యువసేన సభ్యులు నిర్వహించడం అభినంద నీయ మన్నారు.కార్యక్రమంలో కొండపల్లి ఆంజ నేయులు,కుడుముల రవి,గోను లక్ష్మ ణ్,చింతా నాని,కుమార్ పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం గుండ్ల గూడెం గ్రామంలో పాలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య సహకారంతో డిఎం ఎఫ్టీ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను మండల ఎంపీపీ గంధమల్ల అశోక్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దూసరి ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, స్థానిక ఎంపిటిసి జూకంటి అనురాధ అనిల్, పంచాయతీ రాజ్ ఇన్చార్జి ఏఈ నవ్య, పాల సంఘం చైర్మన్ మైదం రంగయ్య, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి దూసరి మురళి, నాయకులు శ్రీనివాస్, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన ఉపేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఆలేరు :** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీగా గెలుపొందిన తీన్మార్ మల్లన్నను టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి గురువారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్సీగా గెలుపొందినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు. వారి వెంబడి ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తదితరులు ఉన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళా సాధికారత జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ హర్ష అన్నారు.చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలో మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో లో భాగంగా పుట్టిన ఆడ బిడ్డతో ఒక్క మొక్కను నాటించాలని కోరారు. లింగ భేదం లేకుండా ప్రతి బిడ్డను పెంచాలని అన్నారు. బాల్య వివాహాలు చేయవద్దని సూచించారు. సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ నికిత,మనీషా, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సూర్యకళ, అంగన్‌వాడి టీచర్లు పద్మ, పారిజాత, బుజ్జమ్మ, సుమతి, మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉద్యోగులకు క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/సూర్యాపేట:** క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని విద్యుత్ శాఖ ఎస్ఈ పాల్‌రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టిజిట్రాన్స్‌కో, డిస్కం ఉద్యోగులకు అంతరాష్ట్ర కబడ్డీ, చెస్ టోర్నమెంట్ 202425 నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు 13,14 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీల్లో 11, చెస్‌లో 16 టీంలు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈలు డానియల్, ఎ శ్రీనివాస్, వెంకట క్రిష్ణయ్య, రాజశేఖర్, భీమా నాయక్, స్పోర్ట్స్ అధికారి జగన్, సెక్రటరి శ్రీనివాస్, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం, స్పెషల్ గ్రాంట్ మరియు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ నిధుల నుండి మంజూరు అయిన పనులను, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని జెడ్పి కార్యాలయంలో ప్రగతిలో ఉన్న పనులపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారులు, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు సంబంధించిన మండల ఏఈలతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ నిర్మాణ దశల్లో ఉన్న పనులపై దృష్టిసారించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించినారు. ప్రధానంగా గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రోడ్ల నిర్మాణాలు, వాటర్ ట్యాంకుల నిర్మాణాలతో పాటు అవసరమైన పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎన్.శోభారాణి, ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి డి.విష్ణువర్ధన్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల ఏఈలు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరిలోని ఇండోర్ స్టేడియం స్థలాన్ని కాపాడుకుందాం అని భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ అన్నారు. భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో స్థానిక ఇండోర్, స్టేడియం అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరుతు పంచాయతీ రాజ్ శాఖ డిఈని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ యొక్క స్టేడియం టీడీపీ ప్రభుత్వ అయాంలో కేటాయించిన స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు. సంఘటన గురించి పూర్తి దర్యాప్తు చేసి స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలని చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు వెంటనే 3.10 ఎకరాల భూమి చుట్టూ పహరి గోడ నిర్మాణం పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి కోటేష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, ఎదుగాని సంతోష్,రమేష్, వెంకటేష్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** కుష్టివ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని జూనియర్ మెడికల్ ఆఫీసర్ అజీజ్, డీపీఎమ్ఓ అర్జున్ గౌడ్ తెలిపారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కుష్టి వ్యాధి పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కుష్టి వ్యాధి పై అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులు ఉన్నట్లయితే వారిని సరియైన వైద్యం ఉన్నదని తెలిపారు. ఇట్టి వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ప్రభుత్వపరంగా వ్యాధి నయం అయ్యేంతవరకు మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎలెసిడిసి సర్వే, ఎన్‌డిడి కార్యక్రమాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఎన్‌డిడి కార్యక్రమంలో భాగంగా జూన్ 20వ తారీకున ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మందులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోజు తీసుకోనటువంటి వారికి జూన్ 27 తారీఖున నులిపురుగుల నివారణ మందులను అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిపిఎమ్ఓ ధరణి, జ్యోతి, ఎమ్మెల్ హెచ్‌పిఎస్‌లు డాక్టర్ శ్రీ వాత్సవ్ రెడ్డి, డాక్టర్ రాహుల్ కుమార్, రాహుల్, డాక్టర్ సూర్య, సిహెచ్ఓ రాజయ్య, ఎంపీహెచ్ఎస్ దయామని, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి అర్బన్ బ్యాంక్ పాలక మండలిలో

# వెల్లువెత్తిన నామినేషన్లు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన పాలక మండలి కోసం ఈ నెల 21న జరగనున్న ఎన్నికల్లో పోటీచేసేందుకు మొత్తం 49మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారి జి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకు చైర్మన్‌తో సహా 9 మంది డైరెక్టర్లు ఉండే మండలి కోసం పోటీపడే అభ్యర్థులు గురువారం చివరి తేదీ కావడంతో పోటాపోటీగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఎస్సి ఎస్టీ కేటగిరిలో ఇద్దరు డైరెక్టర్లకు గాను 6గురు, ఒక మహిళ డైరెక్టర్కు గాను 6గురు, జనరల్ కేటగిరి 6గురు డైరెక్టర్లకు గానూ 37మంది నామినేషన్లు దాఖలు చేశారు. నేడు నామినేషన్లను పరిశీలించి 15న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం సాయంత్రం తుది జాబితాను ప్రకటించింది గుర్తులను కేటాయిస్తారు. 21న స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఉదయం 7 గంటల నుంచి 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనునట్లు మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పూర్తైన అనంతరం గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించి చైర్మన్‌ను ఎన్నుకొనున్నట్లు ఎన్నకల అధికారి తెలిపారు. బ్యాంకు షేర్ హోల్డర్స్ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిందిగా కోరారు.




## దుర్గామాత ఉత్సవాలకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వాన పత్రిక అందజేత



**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణ కేంద్రంలో ఈనెల 15 నుండి 18 వరకు జరుగుతున్న మాత ఉత్సవాలకు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రావాలని దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు, నీలం వెంకటస్వామి, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని దానవత్వం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** అజింపేట ఉన్నతపాఠశాలకు చుట్టుప్రహరి ఉన్నది.కానీ గేట్ లేకపోవడం వలన జంతువులు ఆవరణలోకి వచ్చి విద్యార్థులకు ఆటంకం కలిగిస్తుండడం చూసి ఆ పాఠశాల ఉపాధ్యాయులు బొప్పాని వెంకటేశ్వర్లు రూ.60,000 పెట్టి ప్రధాన గేట్ పెట్టించి మంచి మనసు చాటుకున్నందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థి బృందం ఘనంగా సన్మానించారు.

## పీర్ల కోట్టం నిర్మాణానికి విరాళం



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూర్ మండలంలోని మాటూరులో నూతన పీర్ల కొట్టం నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి రూ.25 వేలు విరాళంగా నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాటూరు మాజీ సర్పంచ్ జన్నే సిద్దులు, గ్రామ శాఖ అధ్యక్షుడు అనంతుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరపాక పర్వరాములు, జన్నె వీరయ్య,మాటూరు బాలరాజు, అంబాల మల్లేష్ గౌడ్,వెంకటేశ్ గౌడ్, యండి యాఖూబ్,చాంద్ మియా,బైరపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొని పీర్ల కొట్టం నిర్మాణానికి విరాళం అందించిన సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెండెం సాధన తిమ్మాపురం గ్రామంలో బివిఎల్ఓగా పనిచేస్తుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు గత కొద్ది రోజుల క్రితం బాధితురలి భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారు. బాధితురాలు బీద కుటుంబం కావడంతో ప్రభుత్వం సహాయం చేయాలని వేడుకుంటున్నారు.

## పాఠశాలలు ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలు అందజేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** పాఠశాలలు ప్రారంభ దశలోనే ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థి నీవిద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందజేస్తూ, మౌలిక వసతులు సమకూర్చేలా చూడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలతో పాటు ఉపాధ్యాయ కొరత లేకుండా చూడాలనీ, విద్య హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు ఎయిడెడ్ స్కూళ్లలో 20 శాతం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించే విధంగా ప్రైవేటు పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కదిరి నవీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల అనిల్, కొంగరి రామచంద్రు, బాకీ శ్రీధర్, కొంపెల్లి మధు, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.